


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 04 సెప్టెంబర్ 2022 ఆదివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 205




చెన్నుపాటి గాంధీపై..

## వైసీపీ గూండాల దాడి

- కంటి తీవ్రగాయాలు.. ఎల్‌వీఆర్ ఆస్పత్రికి తరలింపు
- దేవినేని రౌడీల అరాచకం
- ఫోన్‌లో చంద్రబాబు పరామర్శ
- అధికార మదంతోనే దాడులు: అచ్చెన్న

### దెబ్బకు దెబ్బ తీస్తాం!

- మా సహనం చేతగానితనం కాదు
- నిప్పులు చెరిగిన నారా లోకేష్





4

తెనాలిలో...

## అన్నక్యాంటీన్‌పై ఆటవిక దాడి!





- వైసిపి ముష్కరమూకల వీరంగం
- అన్నం పెడుతున్నవారిపై లాఠీఛార్జి
- కార్యకర్త శ్రీనివాస్ కాలు విరగ్గొట్టిన సిఐ
- తెలుగు మహిళ బట్టలు చించిన ఖాకీచకలు
- వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్ ఓవర్ యాక్షన్
- 15 మంది టిడిపి నేతలు, కార్యకర్తల అక్రమ అరెస్ట్
- నిర్బంధాల నడుమే టిడిపి ఆధ్వర్యాన అన్నదానం

5

డీజీపీగా ఉండి..

## హింసోన్మాదులను ప్రోత్సహిస్తారా?



- కుప్పంలో పోలీసులు, వైసిపి నేతలకు అనుబంధం
- ముద్దాయిలను వదిలి బాధితులపై కేసులు పెడతారా?
- సిఐ శ్రీధర్ వ్యవహారశైలి పోలీసు వ్యవస్థకే మాయనిమచ్చ
- డీజీపీకి చంద్రబాబునాయుడు లేఖ

8

జాతీయం

## బీజేపీని విడవద్దు... ఓటు ఆప్‌కు వేయండి



6


అంతర్జాతీయం

## విఫల సంస్కరణలవాది గోర్బచేవ్



7

# మహాపురుషుడి మైలురాళ్లు



## సోమశిల

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న
సోమశిల ప్రాజెక్టు పనులు
1989లో పూర్తిచేసి
నెల్లూరు జిల్లాలో 4.25 లక్షల
ఎకరాలకు సాగునీరు అందించిన
రైతు బాంధవుడు
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

# మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## కుప్పం నుంచి...

1989 ఎన్నికల్లో
కుప్పం నుంచి
శాసనసభ్యునిగా
ఎన్నికయ్యారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

## కుక్క కాటు Vs చెప్పు దెబ్బ

# దుష్ట చతుష్టయం Vs అష్ట కాలకేయులు

1. ఏపీ ప్రజాస్వామ్య భవన భారం మోస్తున్న నాలుగు స్తంభాలైన ఈనాడు, టీవీ5, ఏబీయన్, సీబీయన్‌లను దుష్ట చతుష్టయం అనడం దొంగే దొంగ అన్నట్లు కాదా?
2. జగన్‌రెడ్డి గ్యాంగ్ అయిన ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాల చేతుల్లో హత్యలకు, అత్యాచారాలకు గురైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అండగా నిలిచిన ఈనాడు, టీవీ5, ఏబీయన్, సీబీయన్‌లను దుష్ట చతుష్టయం అనడం దుష్ట బుద్ధి కాదా?
3. గొడ్డలి వేటుకు వివేకానందరెడ్డి ఇంటి వాచ్‌డాగ్‌ను జగన్‌రెడ్డి గ్యాంగ్ హత్య చేశారు.
4. తమ దోపిడీకి అడ్డు తొలగించు కునేందుకు ప్రజాపక్షవాదులకు తప్పుడు పేర్లు పెడుతున్న ఆర్థిక ఉగ్రవాదుల కుక్క కాటుకు చెప్పుదెబ్బతో సమాధానం చెప్పాలి.

- దుష్ట బుద్ధులైన అష్ట కాలకేయులు
  1. జగన్ మోసపురెడ్డి
  2. ఎ2 విసారెడ్డి
  3. మాఫియా డాన్ పెద్దిరెడ్డి
  4. బాక్సైట్ మాఫియా వై.వి.సుబ్బారెడ్డి
  5. కలెక్షన్లకు కేరాఫ్ సజ్జలరెడ్డి
  6. నీలి మీడియా సాక్షి
  7. ప్యాకేజి మీడియా టీవీ9
  8. ప్యాకేజీ మీడియా ఎన్‌టీవీ
- మూడేళ్లలో రూ.2 లక్షల కోట్లు దోపిడీ చేసిన అష్ట కాలకేయులు
- మూడేళ్లలోనే 2 రెట్లు ధరలు పెంచి జనాన్ని బాదేసిన అష్ట కాలకేయులు
- గోరంత ఇచ్చి కొండంత దోపిడీ చేసిన కిలాడీ దొంగలు అష్ట కాలకేయులు
- మూడేళ్లలోనే హత్యలు, ఆత్మహత్యల ద్వారా 3 వేల ప్రాణాలు తీసిన నరహంతకులు అష్టకాలకేయులు

# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

**83**

95% హామీల అమలు అంటే ఇదేనా?

తేది : 21-12-2018
స్థలం : శ్రీకాకుళం జిల్లా, టెక్కలి
హామీ : థర్మల్ ప్లాంట్ జీవో 1108 రద్దు చేస్తా

## థర్మల్ ప్లాంట్ జీవో 1108ని రద్దు చేస్తా



## నేడు

ప్రజల మనోభావాలకు విరుద్ధంగా థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు - జీవో రద్దు ఊసే లేదు.

# మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# చెన్నుపాటి గాంధీపై వైసిపి గూండాల దాడి

- కంటి తీవ్రగాయాలు.. ఎల్‌విపిఆర్ ఆస్పత్రికి తరలింపు
- దేవినేని రౌడీల అరాచకం
- ఫోన్‌లో చంద్రబాబు పరామర్శ
- అధికార మదంతోనే దాడులు: అచ్చెన్న



విజయవాడ: టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీపై వైసీపీ గూండాలు దాడికి పాల్పడ్డారు. పటమటలంకలోని గణేష్ పైనస్కూల్ వద్ద వైసిపి ముష్కరులు గాంధీపై శనివారం మారణ యుద్ధాలతో దాడిచేశారు. ఈదాడిలో చెన్నుపాటి గాంధీ కంటికి తీవ్రగాయాలు కావడంతో... వాడి గడప ఎల్విప్రసాద్ కంటి ఆస్పత్రికి తరలించారు. వైసీపీ నేత అవినాష్ వర్గీయులే ఈదాడికి పాల్పడి నట్లు తెలుగుదేశం వర్గాలు తెలిపాయి. గత కార్పొరేషన్ ఎన్నికల్లో కొమ్మిరో డివిజన్ నుంచి గాంధీ భార్య విజయం సాధించారు. అప్పటినుండి గాంధీపై కక్ష పెంచుకున్న వైసీపీ అభ్యర్థి ఉత్తరప్రసాద్ తన అనుచరులు వైసిపి మూకలతో కలిసి దాడి చేశారు.

**ఆరోగ్య పరిస్థితిపై చంద్రబాబు వాకబు**

వైసిపి గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ ఆరోగ్య పరిస్థితిపై పార్టీ నేతలు, కుటుంబ సభ్యులతో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఫోన్‌లో మాట్లాడారు. దాడిలో గాంధీ కంటికి తీవ్ర గాయం అయిందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, పార్టీ నేతలు అధినేతకు వివరించారు. దాడి కారణంగా కంటి చూపుకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్న సమాచారం చంద్రబాబునాయుడు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. మెరుగైన చికిత్స అందేలా చూడాలని నేతలకు సూచించారు.

**వైసిపి గూండాల అరాచకానికి నిదర్శనం: అచ్చెన్నాయుడు**

జగన్‌రెడ్డి రౌడీపాలనలో వైసీపీ గూండాల అరాచకాలకు హద్దు, అదుపు లేకుండా పోతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆందోళన వ్యక్తంచేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ పై వైసీపీ గూండాల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. జగన్‌రెడ్డి అండతోనే వైసీపీ గూండాలు కళ్లు తెంచుకున్న ఆంబోతుల మాదిరి టీడీపీ కార్యకర్తలు, ప్రజలపై దాడులకు తెగబడుతున్నారన్నారు. విజయవాడలో ఓ చోటా నాయకుడు వీధి రౌడీలను పెంచి పోషిస్తున్నారు. జగన్ రెడ్డి రౌడీ పాలనకు రోజులు దగ్గర పడ్డాయి. అధికార మదంతో ఇప్పుడు అరాచకాలకు పాల్పడుతున్న వారిని ప్రజలే రోడ్ల మీదికి లాక్కొచ్చి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు.

# దెబ్బకు దెబ్బ తీస్తాం!

- ఇంకెన్నాళ్లీ రక్తచరిత్ర జగన్ రెడ్డీ?
- మా సహనం చేతగానితనం కాదు
- అన్నీ రాస్తున్నాం...దెబ్బకు దెబ్బతీస్తాం
- నిప్పులు చెరిగిన నారా లోకేష్



ఇంకెన్నాళ్లీ నెత్తుటి రాజకీయాలు చేస్తారు జగన్‌రెడ్డి అంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిప్పులు చెరిగారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీపై దాడికి తెగబడింది వైసీపీ ఫ్యాక్షన్ మూకలే. అధికారం శాశ్వతమనుకుని పోలీసుల సాయంతో రక్తచరిత్ర రాస్తున్నావు.

మా సహనం చేతగానితనం కాదు. తిరుగుబాటు మొదలైంది. అధికారం అండతో రెచ్చిపోతున్న వైసీపీ రౌడీమూకలకి మరోసారి హెచ్చరిస్తున్నాను. ప్రతీ పేరు రాసుకుంటున్నాం. రౌడీతే కాల్చేంచుకుంటున్నాం అనుకుంటున్నారు మీరు. మేము తిరిగి కొట్టే రోజున జగన్ రెడ్డి, పోలీసులు కనపడరు. దెబ్బకి దెబ్బ ఎలా వుంటుందో చూపిస్తామని లోకేష్ హెచ్చరించారు. చెన్నుపాటి గాంధీ పై దాడి చేసిన వైసీపీ రౌడీలు, దాడి వెనుక ఉన్న వైసీపీ నేతలను తక్షణమే అరెస్ట్ చేయాలని లోకేష్ డిమాండ్ చేశారు.

# విజయవాడలో మళ్లీ గతచరిత్ర పునరావృతం

**టీడీపీ, సిపిలు నైతిక బాధ్యత వహించాలి: ఎంపి కేశినేని**

చెన్నుపాటి గాంధీపై దాడికి డీజీపీ, సిపి నైతిక బాధ్యత వహించాలని ఎంపి కేశినేని డిమాండ్‌చేశారు. చెన్నుపాటి గాంధీపై హత్యాయత్నం చేసిన వైసీపీ నాయకుల్ని వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిపోతున్న దాడులను అరికట్ట డంలో పోలీసులు ఘోర విఫలమవుతోంది. ఈ ఘటనకు హోం మంత్రి, ముఖ్యమంత్రి ఏమి సమాధానం చెప్తారు. ప్రశాంతంగా ఉన్న విజయవాడలో మళ్లీ 20ఏళ్ల క్రితం నాటి నేరచరిత్రను వైసిపి నేతలు పునరావృతం చేయాలనుకుం టున్నారని ఎంపి కేశినేని నాని పేర్కొన్నారు. ఎల్ వీఆర్ కంటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాంధీని కేశినేని నాని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్లను అడిగి తెలుసు కున్నారు. చెన్నుపాటి గాంధీపై వైసిపి ముష్కర మూకలు దాడి చేయడానికి ఎంపి తీవ్రంగా ఖండిస్తూ... ఇటువంటి హింసాత్మక చర్యల వల్ల విజయవాడ బ్రాండ్ దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. తమ పట్టుకోల్పోతున్నామని అక్కసుతోనే వైసిపి నేతలు ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. వివాదరహితుడైన గాంధీపై మారణాయుధాలతో దాడికిపాల్పడటం దుర్మార్గపు చర్యల్లో భాగమేనని చెప్పారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి గాంధీపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



**చెన్నుపాటి గాంధీ హైదరాబాద్‌కు తరలింపు**

వైసిపి ముష్కర మూకల దాడిలో తీవ్రంగా గాయపడి కంటిచూపు కోల్పోయే ప్రమాదం పొందిన దటంతో టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలతో చెన్నుపాటి గాంధీని మెరుగైన చికిత్స కోసం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఎల్ వీపీ కంటి ఆసుపత్రికి తరలించారు. చెన్నుపాటి గాంధీపై వైసీపీ శ్రేణుల దాడిలో ఒక కన్ను పూర్తిగా దెబ్బతిందని ఆసుపత్రి వర్గాలు తెలిపారు. చికిత్స చేసినా ఫలితం ఉండకపోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# తెనాలిలో అన్నక్యాంటీన్‌పై ఆటవిక దాడి!

- వైసిపి ముష్కరమూకల వీరంగం
- అన్నం పెడుతున్నవారిపై లాఠీఛార్జి
- కార్యకర్త శ్రీనివాస్ కాలు విరగ్గొట్టిన సిఐ
- తెలుగు మహిళ బట్టలు చించిన ఖాకీ చేతులు
- వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్ ఓవర్ యాక్షన్
- 15మంది టిడిపి నేతలు, కార్యకర్తల అక్రమ అరెస్ట్
- నిర్బంధాల నడుమే టిడిపి ఆధ్వర్యాన అన్నదానం





(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - తెనాలి)

తెనాలిలో పేదవాడికి పెడుతున్న అన్నక్యాంటీన్‌పై వైసిపి ముష్కరమూకలు, పోలీసులు కలిసి ఆటవిక దాడికి పాల్పడ్డారు. అన్నం పెడుతున్న వారిపై వైసిపి తొత్తులుగా మారిన పోలీసులు లాఠీలతో విరుచుకు పడ్డారు. పేద వాళ్లకు, అభాగ్యులకు మూడు పూటలా పట్టెడన్నం పెట్టడం తప్పా? అని నిలదీసిన టీడీపీ కార్యకర్త రావి తేజపై తెనాలి వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్ పూనకం వచ్చిన వాడిలా ఊగిపోయారు. నిలదీసిన కార్యకర్తను సుమారు 10మంది కానిస్టేబుళ్లతో కలిసి లాఠీలతో చితకబాదారు. దీన్ని అడ్డుకునేందుకు వెళ్లిన మరో కార్యకర్త శ్రీనివాస్‌పై పోలీసులు గూండాల మాదిరిగా దాడికి పాల్పడి కాలు విరగ్గొట్టారు. అన్నం పెడుతున్న వారిపై దాడులు, నిర్బంధాలేంటని నిలదీసిన తెనాలి టీడీపీ కౌన్సిలర్లు, తదితర నాయకులు 15మందిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. విషయం తెలుసుకున్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు సంఘటనా స్థలానికి వస్తున్నారని తెలుసుకుని పోలీసులు తేలుకుట్టిన దొంగల్లా కిమ్మనకుండా ఉండిపోయారు. పోలీసులు, వైసిపి గూండాలు అడుగడుగునా నిర్బంధాలు విధించినా, లాఠీలతో కుళ్లబొడిచినా, బట్టలు చించినా, బెదిరించినా ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా టీడీపీ కార్యకర్తలు, తెలుగు మహిళలు అన్నార్తులకు అన్నం పెట్టారు.

### అసలేం జరిగిందంటే...

తెనాలిలో ఆగస్టు 12 నుండి మున్సిపల్ కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు అన్నా క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నారు. రోజుకు సుమారు 500మందికి ఉచితంగా నాణ్యమైన భోజనాన్ని మూడు పూటలా అందిస్తున్నారు. ఇటీవల నందమూరి హరికృష్ణ వర్ధంతిని పురస్కరించుకుని మరో అన్నా క్యాంటీన్ ను తెలుగుదేశం నాయకులు తెనాలి మున్సిపల్ మార్కెట్ వద్ద ప్రారంభించారు. అన్నా క్యాంటీన్లపై తెనాలి ప్రజల్లో విపరీతమైన సదాభిప్రాయం రావడాన్ని వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోయారు. మున్సిపల్ కార్యాలయం వద్ద టీడీపీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు పోటీగా టీ.ఎస్.ఎస్.ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో ఆగస్టు 29న వైసీపీ నాయకులు ఓ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇలా ప్రతిరోజూ రెండు అన్నదాన కార్యక్రమాలు జరుగుతూ వస్తున్నాయి. సెప్టెంబర్ 2న పోలీసులు టీడీపీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌ను నిలిపివేయాలని నాయకులను హెచ్చరించారు. కానీ వైఎస్‌ఆర్ వర్ధంతి కావడంతో వెనక్కి తగ్గారు. శనివారం ఉదయం అన్నా క్యాంటీన్ నిర్వహించే ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. సుమారు 200మంది పోలీసులు అన్నా క్యాంటీన్ నిర్వహించే ప్రాంతాలను ముందస్తుగా స్వాధీనపర్చుకున్నారు. ఆ ప్రాంతంలోని దుకాణ వ్యాపారాలను బలవంతంగా బెదిరించి మూయించారు. తోపుడుబండ్లను లాక్కుని బారికేడ్లుగా వాడుకున్నారు. వాటికి ఇనుప ముళ్ల తీగను తగిలించి అన్నా క్యాంటీన్‌ను పెట్టకుండా అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నం చేశారు.

పోలీసులు మోహరించిన విషయం తెలియని టీడీపీ నాయకులు ప్రతిరోజూ మాదిరిగా అన్నం పెట్టేందుకు పురవేదికకు చేరుకున్నారు. అన్నం కోసం వందలాది పోలీసులు యథావిధిగా ఆ ప్రదేశానికి వచ్చి క్యూ లైన్లో నిలబడ్డారు. ఆహార పదార్థాలు ఉన్న వ్యాన్ అన్నా క్యాంటీన్ నిర్వహించే పురవేదిక ప్రాంతానికి రావడంతో పోలీసులు వాటిని కిందకి దించకుండా అడ్డుకున్నారు. మరో చోట నగర టీడీపీ ముఖ్య నాయకులను పోలీసులు రెచ్చగొట్టి వాగ్వాదానికి దిగారు. దీన్ని అడ్డుపెట్టుకుని పేద వాళ్లకు పెడదామని తెచ్చిన ఆహార పదార్థాల వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లడానికి ప్రయత్నించడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. టీడీపీ నేతలు ఈ దుశ్చర్యను అడ్డుకోవడంతో వన్ టౌన్ సీఐ చంద్రశేఖర్ ఓవర్ యాక్షన్ చేయడం ప్రారంభించారు. తనను నిలదీసిన టీడీపీ కార్యకర్త రావి. తేజపై విరుచుకుపడ్డారు.

తనకానిస్టేబుళ్లు 10మందితో కలిసి లాఠీలతో కుమ్మేశారు. దీన్ని అడ్డుకునేందుకు వచ్చిన టీడీపీ కార్యకర్త శ్రీనివాస్‌పై పోలీసులు కోపంతో దూకి పోయారు. అతన్ని లాఠీలతో విచక్షణారహితంగా కొట్టడంతో అతని కాలు విరిగింది. శ్రీనివాస్‌ను టీడీపీ నాయకులు కొంతమంది ఆసుపత్రికి తరలించారు. దీన్ని కూడా పోలీసులు అడ్డుకున్నారు. మాకే ఎదురుచెప్తారా అంటూ సీఐ చంద్రశేఖర్ వీరంగం సృష్టించారు. విషయం తెలుసుకున్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు పోలీస్ స్టేషన్‌కు వస్తున్నారని తెలిసిన పోలీసులు అరెస్టు చేసిన నాయకులను విడుదల చేశారు. కాలు విరిగిన కార్యకర్త శ్రీనివాస్‌ను నక్కా ఆనంద్‌బాబు హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించారు.





## అన్న క్యాంటీన్లపై పోలీసుల ఓవరాక్షన్ ఎందుకు?

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆనంద్ బాబు మండిపాటు**

అన్నా క్యాంటీన్లపై పోలీసులు ఓవరాక్షన్ చేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు మండిపడ్డారు. పేదోడి పొట్టనింపేందుకు మేం క్యాంటీన్ పెడితే వైసిపి మూకలకు కడుపుమంట దేనికి? ఎన్ని అడ్డంకులు సృష్టించినా అన్నా క్యాంటీన్ కొనసాగించే తీరుతాం. తమిళనాడు ప్రభుత్వం మారినా అమ్మ క్యాంటీన్ పేరుతోనే క్యాంటీన్లను ప్రస్తుత ముఖ్యమంత్రి నిర్వహిస్తున్నారు. తమిళనాడును చూసి సీఎం జగన్మోహన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి. అన్నా క్యాంటీన్ల విధ్వంసంతో ప్రభుత్వ నిజస్వరూపం బయటపడింది. పేదలకు ఆహారం పెట్టకుండా అడ్డుకోవడం దారుణం. తెనాలి పురవేదిక వద్దకు నిత్యం వేలాదిమంది వస్తారు. మధ్యాహ్న భోజనానికి ఇబ్బంది లేకుండా అన్నా క్యాంటీన్ పెట్టాం. కుప్పం, మంగళగిరిలోనూ ఇలాగే ఆపాలని చూశారు. తెనాలిలో కొన్ని రోజులుగా వైసిపి ముష్కరమూకలు మనుష్యుల్ని రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారు. అన్నా క్యాంటీన్ కు పోటీగా అన్నదానం చేపట్టారు. జగన్, సజ్జల డైరెక్షన్ లో పోలీసులు పనిచేస్తున్నారు, క్యాంటీన్ తొలగింపును అడ్డుకున్న మా కార్యకర్తలపై దాడి చేశారు. తెనాలి సీఐ చంద్రశేఖర్ అతిగా ప్రవర్తించారు. కావాలంటే మీ పేర్లు పెట్టుకుని అన్నా క్యాంటీన్లు నడపండి. అంతేగాని పేదవాడి పొట్టకొట్టడం మహాపాపమని ఆనంద్‌బాబు అన్నారు.

# జాతీయం
NATIONAL NEWS

## దేశంలో అందరూ పీల్చేది కలుషిత గాలే!

న్యూఢిల్లీ: దేశంలో 99 శాతానికి పైగా ప్రజలు కలుషిత గాలినే పీలుస్తున్నారు. గ్రీన్‌పీస్ ఇండియా అనే సంస్థ తాజా పరిశోధనలో ఈ విషయం స్పష్టమైంది. గాలిలో పర్టిక్యులేట్ మేటర్(పీఎం) 2.5కు మించి ఉంటే ప్రజల ఆరోగ్యానికి మంచిది కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. మనం పీల్చే గాలిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్న పీఎం2.5కంటే ఐదు రెట్లు ఎక్కువగా ఉంది. ఇటువంటి గాలి పీల్చడం వల్ల ప్రజల్లో అనేక రకాల రుగ్మతలు తలెత్తే ప్రమాదం ఉంది. దేశంలో అత్యంత కలుషిత గాలి ఉన్న ప్రాంతం దేశ రాజధాని ఢిల్లీ కాగా, ఆ తరువాతి స్థానాల్లో బీహార్, ఉత్తరప్రదేశ్, హరియాణా, పశ్చిమ బెంగాల్ ఉన్నాయి.

## బీజేపీని విడవద్దు... ఓటు ఆప్‌కు వేయండి

### బీజేపీ కార్యకర్తలకు కేజ్రీవాల్ విజ్ఞప్తి

అహ్మదాబాద్: గుజరాత్‌లోని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యకర్తలు ఆ పార్టీలో ఉంటూనే తన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కోసం పని చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నేపథ్యంలో గుజరాత్‌లో రెండు రోజుల పర్యటన చివరి రోజు శనివారం రాజ్‌కోట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ ద్వారా లభించే డబ్బు తీసుకుని, పని మాత్రం ఆప్ కోసం చేయమని చెప్పారు. రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు తాము ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని, అప్పుడు బీజేపీ కార్యకర్తలు కూడా లబ్ధిపొందుతారన్నారు.

బీజేపీ నాయకులు తమకు వద్దని, వారిని వారు తమ పార్టీలోనే ఉంచుకోవచ్చని, పట్టణాలు, గ్రామాల్లోని కార్యకర్తలు తండోపతండాలుగా తమ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బీజేపీ కార్యకర్తలకు గానీ, వారి కుటుంబ సభ్యులకు గానీ ఆ పార్టీ ఉచిత విద్య, వైద్యం అందించలేదని చెప్పారు. ఆప్ మాత్రం వారి సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. తాము ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తామని, అది మీ ఇళ్లకు కూడా వర్తిస్తుందని చెప్పారు. తాము అందించే ఉచిత వైద్యం మీ కుటుంబ సభ్యులకు కూడా అందుతుందని తెలిపారు. అలాగే మీ కుటుంబంలోని మహిళలకు కూడా భత్యం కింద వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు.



భయపడటానికి మేం కాంగ్రెస్ నాయకులం కాదు

మీరు భయపెడితే భయపడటానికి తాము కాంగ్రెస్ నాయకులం కాదని బీజేపీనుద్దేశించి కేజ్రీవాల్ తెగేసి చెప్పారు. తాము సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్‌లం అని, తాము భయపడం పోరాడుతామని చెప్పారు. బీజేపీ క్షుద్ర రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఆప్ నాయకుడు మనోజ్ సొరథియాపై దాడిని తీవ్రంగా ఖండించారు. మనోజ్‌పై బీజేపీ గుండాలు దాడి చేయడంతో గుజరాత్‌లోని ఆరు కోట్ల మంది ప్రజలు మోదీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. ఓ నాయకుడిపై దాడి చేయడం ఈ దేశ సంస్కృతి కాదని, హిందూ సంస్కృతి కూడా కాదని పేర్కొన్నారు. అసలు గుజరాత్ సంస్కృతి కానే కాదని తెలిపారు. సూరత్‌లోని 12 శాసనసభ స్థానాల్లో ఆప్ 7 స్థానాలను గెలుచుకుంటుందని సర్వేల్లో తేలినట్లు చెప్పారు.

## చంద్రన్న స్ఫూర్తితో ఎన్నికల యుద్ధానికి సిద్ధం

### ఘనంగా బెంగళూరు టీడీపీ ఫోరం వార్షికోత్సవం ♦ ఎమ్మెల్సీ అభ్యర్థులతో ఆత్మీయ సమావేశం

బెంగళూరు: "ఏ దేశమేగినా ఎందు కాలిడినా... ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా... పొగడరా నీతల్లి భూమి భారతిని... నిలుపరా నీ జాతి నిండు గౌరవము" అన్న మహాకవి గురజాడ సూక్తిని వంటబట్టించుకున్న బెంగుళూరు టీడీపీ ఫోరమ్ సొంతగడ్డపై మమకారంతో, చంద్రన్నను సీఎం చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతోంది.



బెంగళూరు టీడీపీ ఫోరమ్ ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో బెంగళూరు రామ్మూర్తినగర్ లోని ఉత్తరసాగర్ హోటల్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కుప్పంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పిలుపుమేరకు తామంతా ధర్మపోరాటానికి సిద్ధమని ఫోరం సభ్యులు ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు కంచర్ల శ్రీకాంత్, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాం గోపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీతో తమకున్న అనుబంధాన్ని తెలియజేస్తూ ఈ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని గెలిపించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ఇక మరో ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తమ ప్రాంతంలో అధికార పక్ష అరాచకాలను వివరిస్తూ ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీని గెలిపించి, అధికార పక్ష అహంకారానికి చెక్ పెట్టాలని ఆయన తెలిపారు. అదే క్రమంలో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎలా సిద్ధం కావాలి, ఓటు ఎలా నమోదు చేసుకోవాలనే విషయంపై సభ్యులకు అవగాహన కల్పించారు. చంద్రబాబు పిలుపుమేరకు 2024 ఎన్నికలకు సమరశంఖారావం పూరించి యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు బెంగళూరు టీడీపీ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాం వంశీ పేర్కొన్నారు.



# రాష్ట్రంలో వైసిపి గూండా రాజ్యం

## తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి ఏడుకొండలు ఘాటు విమర్శ

విజయవాడ: రాష్ట్రంలో వైసీపీ పాలనలో గూండా రాజ్యం నడుస్తోందని, సామాన్య ప్రజలపై సైతం వైసీపీ గూండాలు దారుణంగా దాడులు చేస్తున్నారని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సొదరబోయిన ఏడుకొండలు ఘాటుగా విమర్శించారు. శనివారం తెలుగుదేశం పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం(బుద్దా వెంకన్న కార్యాలయం)లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి పాలనలో అరాచకాల్లో రాష్ట్రం టాప్, మధ్యప్రదేశ్‌ను మించిపోయిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర డీజీపీ జీవితం కుప్పంలో జరిగిన సంఘటన చాలా స్వల్పమైనదని అన్నారని, కుప్పంలో తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి చేయడం, అన్న క్యాంటీన్ ధ్వంసం చేయడం, తెలుగుదేశం కార్యకర్తలపై దాడులకు తెగబడటం వంటివి స్వల్ప సంఘటనలా అని ఏడుకొండలు తీవ్రంగా ప్రశ్నించారు. ఒకవేళ చంద్రబాబుపై దాడి చేసి ఆయన చనిపోతేనే అది పెద్ద సంఘటనా అని ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటున్న పోలీసులు వైసీపీపార్టీ ఏజెంటుల్లా పని చేయాల్సిన అవసరం లేదని అన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని చెప్పారు. రాష్ట్రంలో వైసిపి



నాయకుల అరాచకాలకు అంతు లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇటువంటి పరిస్థితులను ప్రజలు చూస్తూ సహించబోరని, రానున్న రోజుల్లో వైసిపికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇందిరాగాంధీ బతికున్నరోజుల్లో విధించిన ఎమర్జెన్సీలో సైతం ప్రజలను ఇంతగా కష్టపెట్టలేదని అన్నారు. రాష్ట్రంలో ఆర్యసీ హిట్లర్ వారసుల పోకడల తరహా పాలన సాగుతుందని విమర్శించారు. తెలుగుదేశం నాయకులు గంపా రాము మాట్లాడుతూ వైసీపీ పాలన మొత్తం అటవిక పాలనగా తయారైందని అన్నారు. వైసిపి ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఊసే ఎత్తడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం గెలిచి చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. సమావేశంలో తెలుగుదేశం నాయకులు ఉగల సాంబశివరావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కొండబాబును దౌర్జన్యంగా

# అరెస్టు చేసిన పోలీసులు

కాకినాడ: కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబును, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులను పోలీసులు శనివారం దౌర్జన్యంగా అరెస్టు చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దుమ్ములపేట ప్రాంతంలో పేదవర్గాలకు మంజూరు చేసిన స్థలాన్ని కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి అనుచరులు కబ్జా చేస్తున్న విషయం తెలుసుకుని వారు అక్కడకువెళ్లారు. వారివెంట లబ్ధిదారులు కూడా వెళ్లారు. పోలీసులు వారిని అడ్డుకుని, దౌర్జన్యంగా అరెస్టు చేసి ఇంద్రపాలెం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## గుడివాడ అమర్నాథ్

# ఓ అబద్ధాల పుట్ట

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పుల్లా విజయకుమార్



విశాఖపట్నం: రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ అబద్ధాల పుట్టని, ఓ బచ్చాగాడని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పార్టీ అధినేత చంద్రబాబుని విమర్శించే హక్కు గుడివాడకు లేదన్నారు. విశాఖపట్నంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడారు.

నోటిని అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను హెచ్చరించారు. రాష్ట్రంలో అభివృద్ధిని చంద్రబాబు అడ్డుకుంటున్నారని కోతలు కోస్తున్న మంత్రి రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరుగుతుందో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదని, దోచుకోవడమే అధికారపక్షం నేతల లక్ష్యమని విమర్శించారు. జగన్ మెప్పుకోసం ఓ బచ్చాగాడైన అమర్నాథ్ చంద్రబాబును విమర్శిస్తే సహించేదిలేదని విజయకుమార్ హెచ్చరించారు.

# కావలి ఇరిగేషన్ శాఖ అధికారులను నిలదీసిన టీడీపీ నేతలు



కావలి: తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం కావలి ఇరిగేషన్ శాఖ కార్యాలయం వద్దకు భారీ సంఖ్యలో చేరుకుని ఆ శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై అధికారులను నిలదీశారు. కాలువలు, డొంకలు, చెరువులు ఆక్రమణలకు గురవుతున్నా మీరు ఎందుకు స్పందించడంలేదని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు అధికారులను ప్రశ్నించారు. అందరివద్ద రూ 25వేల చొప్పున తీసుకుంటూ పచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రచారం సాగుతోందని, ఇది నిజమా? అని వారిని నిలదీశారు. మొండాటి చెరువులో చేపలు పట్టనివ్వని కారణంగా దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్నారని, ఇప్పటికైనా చెరువులో నీళ్ళు తీసి ఆ కుటుంబం వారు చేపలు పట్టుకునే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు మీరే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో దుర్వినియోగం జరిగిందని ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బహిరంగ చర్చకు ఎప్పుడైనా, ఎక్కడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు.

# మహంకాళి రాజుని పరామర్శించిన యరపతినేని

గురజాలటౌన్: నాలుగు రోజుల క్రితం గురజాలటౌన్‌లోని గురజాల పోలీసులు వేధింపులకు పాల్పడటంతో మానసికంగా ఇబ్బంది పడి తీవ్ర మనస్తాపానికి గురై పోలీస్ స్టేషన్‌లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి, గుంటూరులోని రమేష్ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న గురజాల తెలుగుదేశం పార్టీ కార్యకర్త మహంకాళి రాజుని శనివారం రమేష్ హాస్పటల్ నందు గురజాల మాజీ శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. మహంకాళి రాజుకు మెరుగైన వైద్యం అందించాలని రమేష్ హాస్పటల్ డాక్టర్లను సూచించడం జరిగింది. పోలీసులు ఇకనైనా న్యాయపరంగా వ్యవహరిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకుల పట్ల, కార్యకర్తల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని, న్యాయపరంగా అధికారులు వ్యవహరించాలని ఈ సందర్భంగా యరపతినేని గారు చెప్పడం జరిగింది.



# టీడీపీ కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదు

## వైసీపీ నేతలను హెచ్చరించిన ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు: కొంత మంది వైసీపీ నేతలు అధికార దర్పంతో రెచ్చిపోతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని, తమ పార్టీ వారి జోలికొస్తే ఊరుకునేది లేదని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హెచ్చరించారు. లింగసముద్రం మండలం వెంగిలివర్త పంచాయతీలోని నారసింహాపురంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వెన్నపూస రమణయ్య, శ్రీను, వెంకటేశ్వర్లుపై వైసీపీ నేతలు కోడికత్తితో దాడి చేసి తీవ్రం గా గాయపరిచారు. బాధితులు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఇంటూరి నాగేశ్వరరావు శనివారం వారిని పరామర్శించారు. వివాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్‌తో మాట్లాడారు. దాడికి పాల్పడ్డ వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీ కండే శ్రీనివాసరావును నాగేశ్వరరావు కోరారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ, తమ పార్టీ కార్యకర్తలకు సంబంధించిన పొలం విషయంలో వైసీపీ నేతలు కావాలనే ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. వైసిపి నేతలు తమపార్టీ వారిని అదే పనిగా దూషిస్తూ కోడి కత్తితో దాడిచేసి, తిరిగి వారిపైనే కేసులు పెట్టారని విమర్శించారు. లింగసముద్రం పోలీసులు వైసీపీ నేతలకు సపోర్ట్ చేస్తున్న విషయాన్ని డీఎస్పీ దృష్టికి తీసుకువెళ్లామని నాగేశ్వరరావు తెలిపారు. నిందితులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. అధికారం ఉంది కదా అని వైసిపి నేతలు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ దాడులకు పాల్పడుతుంటే చూస్తూ ఊరుకునేది లేదని, కార్యకర్తల కోసం ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధమని ఆయన తెలిపారు. ఆయన వెంట లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రాచా మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షుడు పల్లపోతు వెంగళరావు తదితరులు ఉన్నారు.

### పేదల బియ్యం దోపిడీ చేస్తున్న

# వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలి



పొన్నూరు: రాష్ట్రంలో ఆహార భద్రతను ప్రశ్నార్థకం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయల బియ్యం మాఫియా నడిపిస్తూ కేంద్రం PMGKAY పథకం ద్వారా పేదలకు ఉచితంగా సరఫరా చేసిన రేషన్ బియ్యం కూడా పంపిణీ చేయకుండా పేదల బియ్యం దోపిడీ చేస్తున్న వైసిపి నాయకుల మీద చర్యలు తీసుకోవాలని ఇప్పటి వరకు పంపిణీ చేయని అన్ని నెలల బియ్యం రేషన్ కార్డు ఉన్న పేదలందరికీ తక్షణమే పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని పొన్నూరు నుండి రాష్ట్రంలో నలుమూలలకు తరలి పోతున్న నియోజకవర్గ పేదల బియ్యం అక్రమ రవాణా , దోపిడీ అరికట్టాలని పొన్నూరు టీడీపీ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ప్రజలతో కలిసి మండల తాసీల్దార్ గారికి వినతి పత్రం అందజేసి ఈ దోపిడీ అరికట్టి పేదలందరికీ వారి వారి కోటాకు తగినట్లుగా వెంటనే ఉచిత బియ్యం పంపిణీ జరిగేలా చూడాలని టిడిపి సీనియర్ నేత, పొన్నూరు టిడిపి ఇంఛార్జి శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నాయకత్వంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పొన్నూరు టిడిపి పరిశీలకులు పెందుర్తి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి వడ్రానం హరిబాబు, సీనియర్ టిడిపి నాయకులు మాదాల వెంకటేశ్వరావు, దొడ్డు రామారావు, మోపర్తి స్టాలిన్, మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబురావు, టౌన్ పార్టీ అధ్యక్షుడు షరీఫ్ అన్వార్ ఖాన్, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఓటర్ జాబితాపై

# దృష్టి సారించండి

## అనపర్తి మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లతో రామకృష్ణారెడ్డి

అనపర్తి: రానున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని క్లస్టర్ ఇంచార్జిలు బూత్ కమిటీ ఇన్‌చార్జులు ఓటరు జాబితాపై దృష్టి సారించాలని అనపర్తి మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనపర్తిపార్టీ కార్యాలయంలో శనివారం క్లస్టర్ ఇంచార్జిలతో భారీ ఇన్చార్జిలతో ఆయన సమావేశమై పలు విషయాలను వివరించారు. తెలుగుదేశంపార్టీకి సంబంధించి సంస్థాగతంగా మరింత బలోపేత చేయడానికి క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలను నియమించాలనే కార్య క్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం జరిగింది. దానిలో భాగంగా క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలను నియమించుకోవడం జరిగింది.అదే విధంగా ప్రతి 100మంది ఓటర్లకు ఒక సెక్షన్ ఇంచార్జ్ ను నియమించాలని ఒక ఆలోచన,అదే విధంగా ప్రభుత్వం ప్రచురించిన ఓటర్ లిస్ట్ లో ఒకే ఇంట్లో ఒకే డోర్ నెంబర్లు లో ఉన్న ఓటర్లు పది చోట్ల ఉండేలా అస్తవ్యస్తంగా ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి కూడా ఓటర్ల లిస్ట్ ఎప్పుడు ఈ విధంగా లేదు.అదే విధంగా 18 సంవత్సరాలు వయస్సు నిండుతున్న వారికి ఓటు కల్పించాల్సిన అవసరం ఉంది. అదే విధంగా చనిపోయిన వారివి, వలస వెళ్లిపోయిన వారి ఓట్లు తొలగించాల్సిన అవసరం ఉంది. ఒకే ఇంట్లో ఒకే డోర్ నెంబర్లు ఉన్న ఓటర్లు అంతా ఒకే బూత్ లో ఉండాలి అనేది ఎన్నికల సంఘం నియమావళి లో ఒక భాగం దానిని అతిక్రమించి ఈవేళ ఓటర్ల లిస్ట్ ప్రచురించడం జరిగింది. క్లస్టర్ ఇంచార్జిస్, యూనిట్ ఇంచార్జిస్,బూత్ ఇంచార్జిస్ ఎవరైతే ఉన్నారో వారందరితో సమావేశమై ఎవరైతే బిఎల్‌వోలు ఉన్నారో వారి దగ్గర అభ్యంతరములు నమోదు, ఓటర్ లిస్ట్ లో కొత్త ఓట్ల నమోదు, బోగస్ ఓట్లు తొలగింపు, ఓటర్ల ఆధార్ కార్డ్ అనుసంధానం చేయాల్సిన బాధ్యత కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక చోట్ల వాలంటీర్లు ఓటర్ లింకప్ కోసం ఆధార్ కార్డులు కలెక్ట్ చేయడం, ఓటర్ కార్డులు కలెక్ట్ చేయడం జరుగుతుంది ఇది అనైతికం ఎన్నికల సంఘం నియమావళిని అతిక్రమించడం అవుతుంది. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, తూర్పు గోదావరి జిల్లా అధికార ప్రతినిధి వెంకట రామిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను, రాష్ట్ర టీఎన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీను, తూర్పు గోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి,అన్నవరం దేవస్థానం మాజీ మెంబర్ దేవారెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి రాజు,రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి సూర్య ప్రకాష్, గ్రామశాఖ అధ్యక్షులు వెంకన్నబాబు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరోధకుడు జగన్‌రెడ్డి మెప్పు కోసం మాట్లాడితే ఊరుకోం

**మంత్రి అమర్నాథ్‌కు మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్ హెచ్చరిక**




అనకాపల్లి: విధ్వంసాల సృష్టికర్త, అభివృద్ధి నిరోధకుడు జగన్ రెడ్డి మెప్పుకోసం టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడులను విమర్శిస్తే ఊరుకోం అని శాసనమండలి మాజీ సభ్యులు, టీడీపీ అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు మంత్రి అమర్నాథ్‌ను హెచ్చరించారు. దమ్ము, ధైర్యం ఉంటే గత మూడు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా ఏర్పడి ఆరు మాసాలు కావస్తున్నా ఒక్క అభివృద్ధి కార్యక్రమం గానీ, రహదారుల గుంతలు కప్పడం గానీ, కొత్త రోడ్లు వేయడం గానీ చేశారా అని ప్రశ్నించారు. వేసిన రోడ్లకే మళ్లీ శంకుస్థాపన చేయడంలో మాత్రం మీకు మీరే సాటని ఎద్దేవా చేశారు. ప్రజలపై పన్నుల భారం, వికేంద్రీకరణ పేరుతో జగన్నాటకం ఆడడం తప్ప చేసింది ఏమీలేదని మండిపడ్డారు. సామాన్యులపై ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడం, మూడుసార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచడం, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటడం ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే మీకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జగన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులు సర్వనాశనం చేశాడన్నారు. అనకాపల్లి జిల్లాలోని చక్కెర కర్మాగారాలను నాశనం చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. సర్వీయు పీపీ రమణ స్థాపించిన కర్మాగారాన్ని నష్టాల నుంచి బోడుకోవడానికి ప్రయత్నం చేయడం మూర్ఖత్వానికి నిదర్శనమని, అందుకు ప్రభుత్వం విడుదల చేసిన జీవోలే నిదర్శనమని నాగ జగదీష్ పేర్కొన్నారు. వికేంద్రీకరణ పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్ రెడ్డిని, అందుకు మద్దతు పలుకుతున్న అమర్నాథ్‌ను ఎద్దేవా చేశారన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలం

**చదలవాడ అరవిందబాబు**

నరసరావుపేట: ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నరసరావుపేట వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూర్తిగా విఫలమయ్యారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ డా?? చదలవాడ అరవిందబాబు విమర్శించారు. నరసరావుపేట మండలంలోని కేశానుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎస్.ఆర్.కె.టి కాలనీలో స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా?? చదలవాడ పాల్గొని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. కాలనీలో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లు, విద్యుత్ సౌకర్యం సక్రమంగా లేదని డా?? చదలవాడకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. 2019కి ముందు రాష్ట్రంలో చంద్రబాబు మిగులు విద్యుత్తో పక్క రాష్ట్రాలకు అందిస్తే నేడు రాష్ట్రాన్ని అప్రకటిత విద్యుత్ కోతలతో అంధకారంలోకి తీసుకెళ్ళిన ఘనత ముఖ్యమంత్రి జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు. నాడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఒక్క రూపాయి కూడా విద్యుత్ బిల్లులు పెంచకుండా నిరంతరాయంగా 24 గంటలూ విద్యుత్ అందించి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడ్డారన్నారు. రానున్న ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.



# పార్వతీపురం నియోజకవర్గంలో బాదుడే బాదుడే

పార్వతీపురం: బలిజిపేట మండలం గంగాడ గ్రామంలో జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు వారి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్వతీపురం నియోజక వర్గం బలిజిపేట మండలపార్టీ అధ్యక్షులు పెంకి వేణునాయుడు ఆధ్వర్యంలో మాజీ శాసనమండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్‌తో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు గంగాడ గ్రామం నందు బాదుడే-బాదుడు కార్యక్రమం నిర్వహించారు.

ఈ గ్రామం నందు నంబంగి రాధాకృష్ణ నేతృత్వంలో మండల పార్టీపెద్దలు గంట హరినాథ్, మత్తి అప్పారావుగారు, తుమరాడ ఎంపీటీసీ రాజుగారు, అరసాడ ఎక్స్ సర్పంచ్, ఎంపీటీసీలు, మరియు క్లస్టర్ కోఆర్డినేటర్స్ సాదు రాంబాబుగారు, బాబ్జీ గారు, పెదపెంకి వాస్తవ్యులు ప్రసాద్, అలమండ వెంకటరమణ, పార్వతీపురం మండలపార్టీ ప్రధానకార్యదర్శి బోను దేవిచంద్రమౌళి, గంగాడ తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో బాదుడే బాదుడు

శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం పెన్నలపాడు గ్రామంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సూచన మేరకు రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు ఆధ్వర్యంలో గాలి మురళీ నాయుడు అధ్యక్షతన బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. గత ప్రభుత్వంలో వేసిన తారు రోడ్డు మరియు సిమెంట్ రోడ్డు తప్పితే ఈ ప్రభుత్వం లో తట్ట మట్టి వేసిన దాఖలాలు లేవని, తెలుగుదేశం ప్రభుత్వంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడం జరిగింది ఈ ప్రభుత్వం లో వైసీపీ లు టిప్పర్ల ద్వారా రోజు ఇసుకను అధికార వైసీపీ నాయకులు తరలిస్తున్నారు. ఈ గ్రామానికి గోపాలకృష్ణ చేసిన అభివృద్ధి తప్ప మరేమి లేదని కరపత్రాలు ఇంటింటికి పంచారు. రాబోయే ఎన్నికలలో బొజ్జల సుధీర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు స్వచ్ఛందంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి రుమిడిపూడి దశరథ అంజలి, పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు వర్లాల ఉష రవి, చెంచయ్య, సుబ్రహ్మణ్యం, చెందు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




క్రీడల్లో కూడా వివక్షేనా ?
ఇదేమి సామాజిక న్యాయం ?
స్పోర్ట్స్ మినిస్టర్ - రోజా రెడ్డి
శాప్ చైర్మన్ - బైరెడ్డి సిద్ధార రెడ్డి
ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ - శరత్ చంద్రా రెడ్డి
ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ - విజయసాయి రెడ్డి
బాస్కెట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ - విజయసాయి రెడ్డి

# వైసీపీలో ఇంతే...
# అంతా ముంచేసే బ్యాచ్!

## ఎన్నికల్లో ప్రింటర్ కు రూ.25,000లు ఎగ్గొట్టిన వైసీపీ నేత

## బాధ చెప్పుకునేందుకు మళ్ళీ కరపత్రం ముద్రించుకున్న బాధితుడు

## పెద్దపంజాణి మండలంలో ఘటన

